

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం | 10 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08




# ఉత్తమ పనితీరుకు ఉత్తమ అవార్డు

### సమన్వయంతోనే సక్సెస్

### సహా చట్టం... మరింత పటిష్టం



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** సమాచార హక్కు చట్టాన్ని నల్గొండ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల కృషి వల్లనే జిల్లాకు అవార్డు వచ్చిందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా నల్గొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1) బి కింద సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను శుక్రవారం జిల్లా కలెక్టర్ హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల చేతులమీదుగా అవార్డుతో పాటు, జ్ఞాపిక ను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అధికారులు, సిబ్బంది, ఆయా శాఖలలో సమాచార హక్కు చట్టాన్ని అమలు చేస్తున్న పి ఐ ఓ లు, ఏపీఐవోల కృషి వల్లనే ఈ అవార్డు వచ్చినట్లు తెలిపారు. అలాగే సమాచార హక్కు చట్టం కింద కేసులను ..మిగతా 2లో



# బడా నేత గుప్పిట్లో బహుళ అంతస్తు!

**అనుమతులు లేవు నిర్మాణాలు ఆగవు!**

**అక్రమ నిర్మాణాలకు అడ్డేది?**

**విద్యానగర్ కాలనీలో యథేచ్ఛగా ఉల్లంఘన**

**హైకోర్టు 'స్టేటస్ కో' ఆదేశించినా ఆగని పనులు**

**సెలవు దినాల్లో వేగిరంగా పనులు**

**నోటీసులే.. చర్యలు శూన్యం**

**బడా నేత అభయ హస్తంతోనే వ్యవస్థలన్నీ చేష్టలుడిగి చూస్తున్నాయా?**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో :** పవర్ ఉంటే.. ఎంతటి అసాధ్యమైనా..చిట్ట చివరకు సుసాధ్యమే. బడా నేత గుప్పిట్లో అక్రమ బహుళ అంతస్తు నిర్మాణం యదేచ్ఛగా సాగుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో చట్టం తన పని తాను ..మిగతా 2లో

# ప్రతిష్టాత్మకంగా భూ రీ సర్వేలు

**నాగిశెట్టిపల్లి, పొన్నాల్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యవేక్షణ**

**రైతులతో మాట్లాడి సర్వేయర్లకు సూచనలు**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వేలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లి, శామీర్ పేట్ మండలం పొన్నాల్ గ్రామాలలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. పాసుబుక్కులోని భూ ఆధార్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో లోకేషన్ గుర్తించడం జరుగుతుందని ఆయా మండల తహసీల్దార్లు ..మిగతా 2లో

# సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**ప్రకృతి పూల పండుగ బతుకమ్మ**

**వివేకానంద హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు**

**కరస్పాండెంట్ వరలక్ష్మిలింగస్వామి**



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం లోని వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ వరలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. శనివారం నుంచి పాఠశాలలకు దసరా సెలవుల నేపథ్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణంలో బతుకమ్మ వేడుకను వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ..మిగతా 2లో

## ఉత్తమ పనితీరుకు ఉత్తమ అవార్డు

మొదటి పేజీ తరువాయి...

పరిష్కరించడంలో కూడా నల్గొండ జిల్లా రాష్ట్రంలో 2 వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అధికారులందరూ ఇంకా బాగా పని చేస్తే కేసుల పరిష్కారంలో మొదటి స్థానంలో నిలుస్తామని, ఆ విధంగా అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని ఆయన కోరారు.

## ప్రతిష్టాత్మకంగా భూ రీ సర్వేలు

మొదటి పేజీ తరువాయి...

అదనపు కలెక్టర్‌కు వివరించారు. అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భూ సర్వే జరుగుతున్న రైతులతో మాట్లాడి సర్వేయర్లకు సూచనలు అందించారు. ఈ పర్యటనలో మూడు చింతలపల్లి మండల తహసీల్దార్ ఇద్రిస్, శామీర్ పేట్ మండల తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి...

పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థులతో పాటు సంబరాల్లో పాల్గొని తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి, ఆటలు, పాటలు పాడుతూ సంతోషంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లింగస్వామి మాట్లాడుతూ.. మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు ముఖ్యమైన పండుగ బతుకమ్మ, కావున ఈ బతుకమ్మ వేడుకలను అందరు ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని కోరుతూ వివేకానంద పాఠశాల తరపున విద్యార్థులకు, తల్లిదండ్రులకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు కరస్పాండెంట్ వరలక్ష్మిలింగస్వామి తెలిపారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హబీబా, శశికళ, సమీనా, సుజాత, అలెగ్జాండర్, రాజు శ్రీకాంత్, సురేష్, అఫ్రోజ్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డిని కలిసిన నలపరాజు రమేష్



**చౌటుప్పల్/అక్షిత న్యూస్:** తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. డాక్టర్ వి. బాలకిష్టారెడ్డిని శుక్రవారం బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థుల పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నలపరాజు రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్, ప్రైవేట్ కళాశాలల అధిక ఫీజుల వసూలు, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు, అధ్యాపకుల కొరత, పరీక్షలు–ఫలితాల్లో జాప్యం, మరియు ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదనే కారణంతో కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని, దీనివల్ల విద్యార్థులు పై చదువులకు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారని వారికి వివరించినట్లు తెలిపారు. కావున ఫీజుతో సంబంధం లేకుండా తక్షణమే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.

విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేయగా, వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారని తెలిపారు .

# బడా నేత గుప్పిట్లో బహుళ అంతస్తు!

మొదటి పేజీ తరువాయి...

చేసుకుపోవడం లేదు, రాజకీయ ఒత్తిళ్ల ముందు మోకరిల్లుతోంది. విద్యానగర్ కాలనీలోని ఇంటి నంబర్లు వెళ్లి పోలీసులు నిరాకరించ 8-3-1-236/4 , 3-1-236/2 స్థలాలలో చిమ్మని రామకృష్ణ (తండ్రి: వెంకటేశ్వర్లు) మనోహర్‌లు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. ఎలాంటి గ్రామ పంచాయతీ అనుమతులు లేవు, కనీసం డీటీసీపీ క్లియరెన్స్ కూడా లేదు. సెల్లార్‌తో కూడిన బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తూ నిబంధనలను సవాలు చేస్తున్నారు. సదరు అక్రమ నిర్మాణదారులు అంతటితో ఆగకుండా పక్కనున్న వేరొకరి స్థలంలోకి చొరబడి బెదిరింపులకు దిగుతూ అక్రమంగా బోరు కూడా వేశారు. దీనిపై బాధితులు తీవ్ర మానసిక ఆందోళనకు గురై పనులు తక్షణమే ఆపాలని కోరుతూ గతేడాది జూన్ 15, 2026న జిల్లా కలెక్టర్‌కే నేరుగా ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు.



### అధికారులు కాగితాలపై గుర్రాలు.. క్షేత్రస్థాయిలో నత్తలు

ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి కే. వెంకటేశ్వర్లు గత మే నెల నుంచే నోటీసులు జారీ చేస్తూనే ఉన్నారు. మండల పరిషత్ అధికారి జూన్ 19న వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేవని ఎన్ని నోటీసులు ఇచ్చినా నిర్మాణ పనులు ఆపడం లేదని జూన్ 23న కార్యదర్శి రాతపూర్వక నివేదిక ఇచ్చారు. అనంతరం ఈ అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడానికి పోలీస్, రెవెన్యూ యంత్రాంగాల సహాయం కోరుతూ జూలై 12న చుంచుపల్లి ఎస్హెచ్ఓ కి, జూలై 28న చుంచుపల్లి తహసీల్దార్‌కు, అలాగే ఆగస్టు 04 న కొత్తగూడెం డీఎస్పీకి వరసగా లేఖలు రాశారు.పగటి పూట కాకుండా శెలవు రోజుల్లో రాత్రి వేళల్లో దొంగచాటుగా పనులు కానిచ్చేస్తున్నారని నిర్మాణ సామాగ్రిని స్వాధీనం చేసుకుని పనులు ఆపడానికి పోలీస్ రక్షణ కల్పించాలని కార్యదర్శి నెత్తీ నోరు మొత్తుకున్నా ఏ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయికి వచ్చి పనులు ఆపిన దాఖలాలు లేవు. పత్రికల్లో వార్తలు వచ్చినా, పంచాయతీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నోటీసుల ప్రవాహం సాగినా చర్యలు మాత్రం శూన్యంగానే మిగిలాయి.

### హైకోర్టు ఆదేశాలకూ గడ్డిపోచంత విలువ లేదా?

ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) తీవ్రంగా పరిగణించి, నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని 'స్టేటస్ కో' ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినా కూడా అక్రమణదారులు ఏమాత్రం లెక్కచేయకుండా పనులను కొనసాగించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. "రాత్రి వేళల్లోనూ, ఆదివారాలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాల్లోనూ పనులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. కోర్టు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉన్న జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ మరియు రెవెన్యూ అధికారులు కనీసం అడుగు ముందుకు వేయకపోవడం గమనార్హం.న్యాయస్థానాల ఆదేశాలకే విలువ లేకుండా పోతుంటే, ఇక సామాన్యుడికి చట్టంపై నమ్మకం ఎలా ఉంటుందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### పటిష్టమైన చట్టాలున్నా అధికార వ్యవస్థల వైఫల్యం

ఈ అక్రమ నిర్మాణాలు స్పష్టంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం లోని సెక్షన్ 113 , 114 నిబంధనలకు సంపూర్ణ విరుద్ధం. అంతేకాకుండా జీఓ ఎంఎస్ నంబర్ 67 (పిఆర్, ఆర్డీ) తేది. 26/02/2002 బిల్డింగ్ నిబంధనలతో పాటు గిరిజన ప్రాంతాలకు రక్షణగా ఉన్న పీసా చట్టాన్ని కూడా ఈ నిర్మాణాలు నిలువునా ధిక్కరిస్తున్నాయి. చట్ట ప్రకారం అనుమతి లేని కట్టడాలను నిలిపివేసేందుకు స్వాధీనం చేసుకునేందుకు అధికారులకు స్పష్టమైన అధికారాలు ఉన్నప్పటికీ చట్టాన్ని కోర్టు ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన పోలీస్ రెవెన్యూ యంత్రాంగాలు చోద్యం చూడడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.చట్టం ముందు అందరూ సమానులే అనే రాజ్యాంగ సూత్రాన్ని ఇక్కడ అధికారులు కాలరాస్తున్నారు.

### శాసించే నాయకుడి హస్తం.. చేష్టలుడిగిన పోలీసులు

సామాన్యుడు కనీసం చిన్న రేకుల షెడ్డు వేసుకుంటే బుల్డోజర్లతో వచ్చి కూల్చివేసే అధికారులు ఇన్ని ఆధారాలు కోర్టు ఉత్తర్వులు ఉన్నా ఈ "చిమ్మని" సోదరుల వైపు కన్నెత్తి చూడకపోవడానికి ప్రధాన కారణం ఒక బడా రాజకీయ నాయకుడేనని స్పష్టమవుతోంది. కొత్తగూడెం నియోజకవర్గాన్ని తన గుప్పిట్లో ఉంచుకుని శాసిస్తూ తాను అనుకున్నది సాధించే సదరు రాజకీయ నాయకుడి అభయహస్తం ఈ అక్రమ నిర్మాణ దారులకు నిండుగా ఉందనే వార్తలు గుప్పుమం టున్నాయి. ఆ నాయకుడి ఒత్తిళ్లకు తలొగ్గే స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు నిస్సహాయంగా ఉండిపోయారని, దాంతో చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులే అక్రమాలకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, రాజకీయ ఒత్తిళ్లను పక్కనపెట్టి, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి, చట్టబద్ధతను కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌కు ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ఆల్ ఇండియా మజ్లిస్–ఎ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ఏఐఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గా సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను, పార్టీ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, హైదరాబాద్ దారుస్సలాంలో నియామకపు ఉత్తర్వులను బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ అందజేశారు. గ్రూపు రాజకీయాలను, వర్గ విభేదాలను పక్కన బెట్టి ఎంఐఎం బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, కరీంనగర్ జిల్లా, పట్టణ కమిటీకి దిశానిర్దేశం చేశారు. కలిసి కట్టుగా ఉండి పార్టీని పటిష్టపరిచేందుకు కృషి చేయాలని కోరారు. తనపై గురుతరమైనటువంటి బాధ్యతతో కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల అధ్యక్షుడిగా నియమించిన ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ హుస్సేన్ సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పెద్దపల్లి సిరిసిల్ల జిల్లాల్లో పార్టీ అభివృద్ధి




కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి, మొదటిసారి కరీంనగర్ కు విచ్చేసిన గులాం అహ్మద్ హుస్సేన్ కు పార్టీ శ్రేణులు, యూత్ అలుగునూర్ చౌరస్తా వద్ద పూలమాలలు, శాలువాలతో ఘనస్వాగతం పలికారు. వందల వాహనాలతో కరీంనగర్ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయం దారుస్సలాం వద్ద భారీ ఎత్తున టపాసులు కాల్చి, స్వీట్లు పంచారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయండి

**మరోసారి ఎమ్మెల్సీ బరిలో అశోక్ సార్**

**గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు తారుమారు చేసిన పాలకూరి అశోక్**

**ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని ధీమా**

**విలేకరుల సమావేశంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయాలని ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని వరంగల్-ఖమ్మం- నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది రాత్రికి రాత్రే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పుట్టుక వస్తున్నారని అటువంటి తగిన గుణపాఠం చెప్పాలని నిత్యం జనం కోసం పనిచేసే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు.

గత 12 సంవత్సరాలుగా నిరుద్యోగులకు నిధులు లేవు నియామకాలు లేవు. ఇంటికో ఉద్యోగం లేదు ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు లేవు. ఊకదంపుడు ఉపన్యాసాలు, 420 హామీలు తప్ప నిరుద్యోగులకు మిగిలింది శూన్యం అని అన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో నాన్ లోకల్ కబ్జా అత్తెసరు ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణలో నిరుద్యోగ భారతం. ప్రమాదపుటంచున ప్రభుత్వ విద్య నెలకొని ఉందని అన్నారు.

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని అన్నారు. 90శాతం పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్ గా మారిందని అన్నారు. బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెర మీదకి తెస్తున్నాయని జన సంబంధం లేని వారు తెలంగాణ అస్తిత్వం తెలియని వారు డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో కోర్టుల్లో నాటకలాడి బీసీలను నిండా ముంచిందని ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించడానికి అవకాశం ఉన్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 10 శాతం కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా పెట్టారని అన్నారు. గత 15 ఏండ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేసానని అటు బిఆర్ ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంట కాగలేదని ప్రాణాలు ఫణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేసానని లక్షల మందికి తన ఆన్‌లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో ఉచితంగా పాఠాలు భోదించానని అన్నారు. పేరుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలంగాణ అస్తిత్వంను ఆంధ్రుల గుప్పెట్లో పెట్టారని భౌగోళిక తెలంగాణ తప్ప సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని తెలంగాణ ఉన్నత కులాల చేతిలో బందీ అయ్యిందని ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాల్లో చైతన్యం ఓటు రూపంలో వచ్చినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలందరూ ఐక్యమైనప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. ఈ ఊడిగం ఇంకా ఎన్నాళ్లు అని ప్రశ్నించారు. మేమెంతో మాకంత నినాదంతో చేతులు బిగించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కెవి గౌడ్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బానోతు భద్రు నాయక్ నాగరాజు జి. వెంకటనారాయణ ప్రణీత్ కృష్ణ బి రమేష్ డి ఉదయ్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్ పంపిణీ

**విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలి**

**గుడిపల్లి సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి**




**గుడిపల్లి, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్స్, షూస్, టై, బెల్టులను శుక్రవారం గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కున్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వాటిని అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణను పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు గుడిపల్లి జడ్పీహెచ్ఎస్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ, ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను, వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, బోడ నాగరాజు, కత్తుల రమేష్, వట్టేపు శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పై దుష్ప్రచారాలు మానుకోవాలి

**యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్**



**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బస్సులో ప్రయాణిస్తూ ప్రజలతో మాట్లాడిన దృశ్యాలను కొంతమంది వక్రీకరించి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఆరోపించారు.

అక్టోబర్ 6న కలెక్టరేట్ కార్యక్రమం అనంతరం బొంగ్లూర్ గేటు వద్ద ప్రయాణికుల కష్టసుఖాలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని తెలిపారు. బస్సులో తన కూతురుతో సమానం గల యువతితో మాట్లాడిన దృశ్యాలను వక్రీకరించి ట్రోలింగ్ చేయడం సరికాదన్నారు. రాజకీయ విమర్శలకు అంశాలు లేకపోవడంతోనే ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను మానుకోవాలని గజ్జి రామకృష్ణ యాదవ్ హెచ్చరించారు.మీరు ఏదైనా అభివృద్ధి గురించి మాట్లాడాలి ప్రజలకు ఉపయోగం జరిగేలా మాట్లాడాలి అంతే గాని ఏలాంటి మచ్చలేని మా నాయకుని పైన దురుప్రచారం చేస్తే ఊరుకునేది లేదు నియోజకవర్గం లో కూడా తిరుగకుండా ప్రజలే మీకు బుద్ధి చెప్తారు అని గజ్జి రామకృష్ణ యాదవ్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు వినతి

**ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేసిన బండ కవిత లింగస్వామి**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి :** రామన్నపేట పట్టణంలోని ఐదవ వార్డులో నెలకొన్న వీధి దీపాలు, పారిశుద్ధ్యం, చెత్త సేకరణ, తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐదవ వార్డు సభ్యురాలు బండ కవిత లింగస్వామి, ఈఓ సైది రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డులో వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. వార్డులో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని బండ కవిత లింగస్వామి కోరారు.

# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబురాలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండలంలోని రామాపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ( హెచ్ డబ్ల్యు) నందు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందరూ రకరకాల పూల తోటి బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి బతుకమ్మల నందు గౌరమ్మలను నిలిపి,బతుకమ్మ పాటలకు ఆకర్షణీయంగా నృత్యాలను చేస్తూ అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామండ్ల గోపయ్య,సహ ఉపాధ్యాయులు బండ్ల ఏడుకొండలు విద్యార్థులతో కలిసి సంతోషంగా బతుకమ్మ సంబరాలను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం జరిగింది. తీరొక్క పూలతో బతకమ్మలను సహజసిద్ధంగా పూసిన పూలతో బతుకమ్మలను తయారు చేయడం ఆ పూలతో తయారైన గౌరమ్మకు పూజలు చేయడం మన సంస్కృతికి గొప్ప వరం అని వివరించడం జరిగింది. ఈ రోజుల్లో ప్రతి వేడుకలలో ఎక్కడ చూసినా కృత్రిమ రసాయనాలతో పర్యావరణం హాని కలిగిస్తున్నారు. ఎటువంటి కృత్రిమమైన వాటిని వాడకుండా కేవలం సహజ సిద్ధంగా పూసే పువ్వులను వినియోగిస్తూ ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ యొక్క గొప్పతనం అని సహ ఉపాధ్యాయులు బండ్ల ఏడుకొండలు పేర్కొన్నారు.

# ఐదవ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపాల్ పరిధిలోని ఐదో వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,ఐదో వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ గౌడ్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఊదరి యాదయ్య లు ముఖ్య అతిధులుగా పాల్గొని వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రావుల స్వామి, పందుల రాజేష్, బొడ్డు ముత్యం, ఎండి అస్లాం ఖాన్, బొల్లోమోని శ్రీకాంత్, రేషన్ డీలర్ అరుణ, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ముస్తఫా



**ఇచ్చోడ అక్షిత న్యూస్:** కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ గా ఇచ్చోడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మహమ్మద్ ముస్తఫా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షు లు నరేష్ జాదవ్ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ కమిటీలో మహమ్మద్ ముస్తఫా కు చోటు కల్పించారు. తనపై నమ్మకంతో వైస్ చైర్మన్ పదవిని కట్టబెట్టిన డీసీసీ అధ్యక్షుకు నరేష్ జాదవ్, బోథ్ నియోజకవర్గం ఇంచా ర్జీ ఆడే గజేందర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు, ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ చైర్మన్ షాహిద్ అలీ, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ గా నియమించిన తరుణంలో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపై దుష్ప్రచారం తగదు

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారినిఉపేక్షించొద్దు**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**రంగా రెడ్డిఅక్షితబ్యూరో:** ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిని ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.కలెక్టరేట్ వద్ద సమావేశం ముగించుకొని బయలుదేరుతున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకం గురించి మహిళల స్పందనను తెలుసుకోవడానికి ఆయన బస్సు ఎక్కారని తన కూతురు లాంటి అమ్మాయితో చేయి పట్టుకొని ఆప్యాయతతో మాట్లాడితే సంస్కారం లేని నాయకులు ఎమ్మెల్యే పైన సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని అన్నారు దమ్ముంటే అభివృద్ధిపై ప్రశ్నించాలని రాజకీయ విమర్శ చేస్తే హుందాగా ఉండాలని ఇట్లా ఆడపిల్లల గౌరవాలకు భంగం కలిగించేలా ఉండొద్దని హితవు పలికారు. ప్రతీ మహిళను తన తల్లిలా చెల్లెలా పలకరించే రంగారెడ్డి తన రాజకీయ జీవితంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో అభివృద్ధి పరుగులు పెడుతుంటే తట్టుకోలేని బిఆర్ఎస్ నాయకులు కుళ్ళుతో విమర్శించడానికి ఎలాంటి అవకాశాలు లేకపోవడంతో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి వారిని క్షమించి వదిలేస్తే సమాజానికి మంచిదికాదని మరోసారి ఆడపిల్లల గౌరవానికి భంగం కలిగేలా సోషల్ మీడియాలో వక్రీకరణలు చేయకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు.

## బండారుపల్లి లీలావతి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి కళ్యాణ మండపంలో నిన్న బండారుపల్లి లీలావతి దశదిన పెద్దకర్మ కార్యక్రమానికి ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ హాజరై లీలావతి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు నాయకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

### శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 11 నుండి

# దేవీ శరన్నవరాత్రోత్సవాలు



**సూర్యాపేట , అక్షిత బ్యూరో :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 11 ఆదివారం నుండి ఈ నెల 20 మంగళవారం విజయ దశమి వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు బ్రాహ్మణ్డపల్లి మురళీధర్,పబ్బ ప్రకాశరావు లు తెలిపారు. శు క్రవారం దేవాలయంలోని ఆధ్యాత్మిక గ్రంధాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవముల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రోజుకొక రీతిలో అమ్మవారు కనకదుర్గమాతగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం నవరాత్రుల సందర్భంగా అలంకరణకు సహకరించిన భక్తులకు కుంకుమ పూజలతో పాటు ఉదయం సాయంత్రం చండీ హోమం రుద్ర హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 10 రోజులపాటు దేవాలయంలో కలశం ఏర్పాటు చేసి భవాని దీక్ష పూజలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అంతే కాకుండా బ్రాహ్మణ ముత్తయిదువకు ప్రతిరోజు సుహాసిని పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమం తో పాటు మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అమ్మవారి అలంకరణ రోజున ఉదయం చిన్నారులకు అక్షరాభ్యాసములు సాయంత్రం విద్యార్థిని విద్యార్థులకు విద్యాభివృద్ధికి సరస్వతి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.అక్టోబర్ 20 విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శమీ పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులు బెలిదే అశోక్,సోమ శ్రీశైలం, పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య,సహాయ కార్యదర్శిలు దేవరశెట్టి సోమయ్య,యామ వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి నాగమణి,శోభ, కక్కిరేణి పద్మ,కర్నాటి సూర్యకళ, మహంకాళి కవిత,కంచర్ల లీల, యమ విజయలక్ష్మి,బచ్చు నీరజ,తల్లాడ రమాదేవి, బొమ్మిడి పద్మ,యమ వీరలక్ష్మి,మంత్రాల పద్మ, పొద్దుటూరు విజయలక్ష్మి, పోతుగంటి సంధ్య,రాజేశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సింగిల్ విండో చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి**

**లింగారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ఘనంగా..**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన నూతన ఇంటి గృహప్రవేశ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ఎండీ ఖదీర్ కుటుంబం నూతన గృహంలోకి ప్రవేశించిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుడికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంపీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి లబ్ధిదారుడిని గృహప్రవేశం చేయించారు. అనంతరం చల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. లింగారెడ్డిగూడ గ్రామంలో తొలి విడతలో 25 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో అనేక ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని వెల్లడించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లబ్ధిదారుడు ఎండీ ఖదీర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు ఎండీ మహారాజ్, గోద లక్ష్మయ్య యాదవ్, రంగంపల్లి శశాంక్ గౌడ్, వట్టెల మల్లేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ సందుగారి లక్ష్మీకాంత్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు రంగంపల్లి సురేష్ గౌడ్, పయ్యాల హరికృష్ణ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగంపల్లి రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచులు సందుగారి నరేందర్ రెడ్డి, కాటి మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు గోద రమేష్ యాదవ్, రంగంపల్లి శ్రీధర్ గౌడ్, రంగంపల్లి వీరేష్ గౌడ్, బాలానగర్ సురేష్ గౌడ్, షాబాద్ శంకరయ్య యాదవ్, ధనుల చందు యాదవ్, ఎర్రోళ్ల రామకృష్ణ, ఎర్రోళ్ల అరుణ్, బక్కని చిన్న నర్సింలు, చీపురు గణేష్ యాదవ్, పయ్యాల మల్లేష్ యాదవ్, ఎండీ మమ్మద్, షాబాద్ జంగయ్య యాదవ్, ఎండీ ఫరీద్, ఎండీ షరీఫ్, బీశ్వ యాదయ్య, సందుగారి భూపతి రెడ్డి తదితర గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రైతులను దగా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీనర్సయ్య**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకపోగా, గతంలో అమల్లో ఉన్న రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను నిర్వీర్యం చేస్తూ అన్నదాతలను నిలువునా దగా చేస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీనర్సయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతె గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ కిసాన్ మోర్చా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బస్వ లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోగా, ఉన్న రైతు బీమాను సైతం ఎత్తివేయడం ద్వారా రైతులకు ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకున్నారో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సంబంధం లేని వ్యవసాయ భూములను నిషేధిత జాబితా (22ఏ)లో చేర్చి రైతులను రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రోజుకు ఎన్ని గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారో ట్రాన్స్‌ఫార్మర్ల వారీగా ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. నిత్యం విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతుంటే, మరోవైపు వందలాది వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండటమే రేవంత్ సర్కార్ వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, రుణమాఫీ, 22ఏ భూముల సమస్య, యూరియా కొరత, విద్యుత్ కోతలు, రైతు బీమా, రైతు బంధు ఇలా ప్రతి విషయంలోనూ అన్నదాతలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో గట్టిగా నిలదీయాలని, రైతులకు బాసటగా నిలబడాలని కిసాన్ మోర్చా శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, నూతుల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల కొమురెల్లి, రైతు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్

# భవానీ దీక్ష షురూ

**మహాశక్తి ఆలయంలో మాలాధారణ**

**11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి**

**దసరా వరకు ఆలయంలో అమ్మవారి సేవలోనే తరించనున్న బండి సంజయ్**

**భవానీ మలాధారణ భక్తులతో సందడిగా మారిని మహాశక్తి ఆలయం**

**ఆలయంలోనే ఉంటూ నవరాత్రి ఉత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం నుండి 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు. మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్మాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం"వైపే పడుతున్నాయి. శుక్రవారం భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది.

దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్ఫూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు. భవానీ మాలాధారులు సహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేసేలా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

16 ఏళ్ల క్రితం శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించారు. తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు కొద్ది మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలను ధరించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య వేలల్లో ఉంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష మండల దీక్ష నవరాత్రి దీక్ష ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే "అమ్మవారి ఆశీస్సులు పొందాలి అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

## వికారాబాద్ జిల్లా లో ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్,అక్షిత బ్యూరో:** జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను కుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ వెంకటాచారి,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, తహసిల్దార్ లక్ష్మీనారాయణ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి పరమేశ్వర్ రెడ్డి భరోసా

**డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాల సమస్యలపై వినతులు..**

**శరన్నవరాత్రి, బతుకమ్మ వేడుకలకు ఆహ్వానాలు**



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, అక్టోబర్ 9:** స్థానిక కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పరమేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉప్పల్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ, హబ్సిగూడ డివిజన్ ఎన్ఎస్ఎల్ అరీనా అపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రతినిధులు ఆయనను కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. శుక్రవారం వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని కోరారు. దీనిపై ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ అరీనా అపార్ట్‌మెంట్స్‌లో డ్రైనేజీ సమస్యతో పాటు సీసీ రోడ్లు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

**శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం**

హబ్సిగూడ డివిజన్ వెలుగుగుట్టలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

**బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం**

హబ్సిగూడ డివిజన్ కాకతీయ నగర్ ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ పండుగకు హాజరుకావాలని అసోసియేషన్ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. స్థానిక సమస్యల పరిష్కారంపై వినతులు స్వీకరించడంతో పాటు, ప్రాంతంలో నిర్వహించే పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అందుతున్న ఆహ్వానాలను పరమేశ్వర్ రెడ్డి స్వీకరించారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆటా పాట**

**షాద్‌నగర్‌లో ఘనంగా ఎస్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ బతుకమ్మ**

**బుగ్గారెడ్డి గార్డెన్ లో మారుమోగిన బతుకమ్మ ఆటా పాట**

**హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బుగ్గారెడ్డి గార్డెన్స్‌లో ఎస్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్ హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. బతుకమ్మ పాటలు, మహిళల సందడి, పండుగ కోలాహలం మధ్య వేడుకలు ఆహ్లాదకరంగా కొనసాగాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, గిరిజన ఆదివాసీ రాష్ట్ర సమన్వయకర్త రఘు నాయక్, కౌన్సిలర్ సి. పెంటయ్య, మురళీమోహన్, కొప్పునూరి ప్రవీణ్, దిలీప్, రాజు నాయక్, ముబారక్ అలీ ఖాన్, చందులాల్, బాలరాజు గౌడ్, కేకే కృష్ణ, కత్తి చంద్రశేఖరప్ప, గుట్ట రాజు, మధువులు యాదవ్, కరుణాకర్, మంగ మధు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు..

## ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ పండుగ వైభవం



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధి లోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ శివ స్వరూపారాణి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు నేపథ్యంలో శుక్రవారం పాఠశాలలో బతుకమ్మ వైభవ వేడుకను నిర్వహించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు బతుకమ్మ ను పేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేఆర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు అనుమతుల కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి

### జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం..

### నిర్మాణానికి తుది అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, అక్టోబర్ 9:** బీజేఆర్ కాలనీ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తుది విడత అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం బీజేఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్.ఏ. రహీంతో కలిసి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనువైన వేదిక అవసరమని ఈ సందర్భంగా వారు వివరించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, స్థానికంగా జరిగే వివిధ కార్యక్రమాలకు సౌకర్యవంతమైన స్థలం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న తుది విడత అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అవసరమైన అనుమతులు లభిస్తే నిర్మాణ పనులు ముందుకు సాగి కాలనీవాసుల చిరకాల స్వప్నం సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేఆర్ కాలనీ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. తుది అనుమతులు మంజూరై నిర్మాణం పూర్తయితే కాలనీలోని ప్రజలకు సామాజిక, శుభకార్యాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని గ్రామాల కూలీలకు ఉపాధి పనులు చేపట్టాలి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న కల్వకుర్తి పట్టణం మరియు సంజాపూర్ శిలారుపల్లి తిమ్మరాసిపల్లి,జే పినగర్,కొత్త తాండ భాగత్సింగ్ తాండా గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు చేపట్టాలని కల్వకుర్తి ఎంపీడీవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది,అదేవిధంగా 200 వందల పనిదినాలు సంవత్సరానికి కల్పించాలని రోజు కు 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు,రజక సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య,ఎల్లికట్ట మాజీ సర్పంచ్ రాకేష్,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న చేన్లు కన్నీరు పెడుతున్న రైతన్న

**చిన్నంబావి, అక్షిత న్యూస్:** తెలంగాణ నేల మళ్లీ కన్నీరు పెడుతోంది. దశాబ్దకాలం పాటు పచ్చటి పైర్లతో, రాత్రింబవళ్లు విద్యుత్ కాంతులతో విరాజిల్లిన నిలయం.. నేడు చీకట్లోకి జారుకుంటోంది. "కరెంట్ వస్తుందో రాదో తెలియదు, వచ్చిన కరెంట్ ఎప్పుడు పోతుందో అర్థం కాదు" అనే అనిశ్చితి మళ్లీ మొదలైంది. సాగునీరందక ఎండిపోతున్న పంటలను చూసి రైతన్న గుండె పగిలిపోతుంటే, ప్రభుత్వం మాత్రం సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తోంది.



**విద్యుత్ వ్యవస్థలో నేటి దయనీయ పరిస్థితి..**

ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య అప్రకటిత విద్యుత్ కోతలు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని కాగితాల్లో ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. రాత్రి పూట అకస్మాత్తుగా విద్యుత్ నిలిచిపోవడం, పగటిపూట నిరంతరం వోల్టేజీ హెచ్చుతగ్గులు రావడం పరిపాటిగా మారింది. లో-వోల్టేజీ సమస్య వల్ల వేలాది మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోతున్నారు. బోరుబావుల్లో నీరున్నా, విద్యుత్ సరఫరా క్రమబద్ధంగా లేకపోవడంతో పంటకు నీళ్లు పారించలేక పొలాలు ఎండిపోతున్నాయి. గతంలో విద్యుత్ కోసం రాత్రివేళల్లో పొలాల వద్దే నిద్రపోయి, పాములు, తేళ్ల భయంతో ప్రాణాలు కోల్పోయిన కష్టకాలాన్ని ప్రస్తుత పాలన మళ్లీ కళ్లముందు ఉంచుతోంది. విద్యుత్ సంక్షోభానికి కారణం ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్లానింగ్ లోపాలు మరియు నిర్లక్ష్యమే. వేసవిలో డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. వ్యవసాయ సీజన్‌లో ఎంత విద్యుత్ అవసరమవుతుందో అంచనా వేయడంలో విద్యుత్ శాఖ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. గత ప్రభుత్వం చేపట్టిన యాదాద్రి, భద్రాద్రి వంటి భారీ విద్యుత్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి, ఉత్పత్తిని పెంచాల్సింది పోయి.. రాజకీయం చేయడానికే ప్రాధాన్యతనిచ్చారు. వేసవి రాకముందే చేయాల్సిన లైన్ల మెయింటెనెన్స్, ట్రాన్స్‌ఫార్మర్ల అప్‌గ్రేడేషన్ పనులను పట్టించుకోకపోవడం వల్ల సాంకేతిక సమస్యలతో గ్రిడ్లు విఫలమవుతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత, నాణ్యమైన 24 గంటల విద్యుత్ హామీ కేవలం ఓట్ల కోసమేనని ఇప్పుడొస్తున్న కోతలు స్పష్టం చేస్తున్నాయి.

**కేసీఆర్ నాటి "స్వర్ణ యుగం" ఒకసారి గుర్తు చేసుకుంటే..**

తెలంగాణ రాకముందు సమైక్య పాలనలో కరెంట్ ఉంటే వింత! కానీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) నేతృత్వంలోని బిఆర్‌ఎస్ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయం విద్యుత్ రంగంలో సాధించిన విప్లవం. భారతదేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. కేసీఆర్ హయాంలో రైతులు కరెంట్ కోసం రాత్రిపూట పొలాలకు వెళ్లే పని లేకుండా చేశారు. పగటిపూటే పంటలకు నీళ్లు పారించుకుని ధీమాగా ఇంటికి వెళ్లే పరిస్థితిని తెచ్చారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రూ. వేల కోట్లతో కొత్త సబ్‌స్టేషన్లు, పవర్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. పవర్ సర్ప్లస్ (మిగులు విద్యుత్) రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టారు. విద్యుత్‌తో పాటు రైతుబంధు, రైతుబీమా, కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించి రైతును "రాజు"గా నిలబెట్టిన చరిత్ర కేసీఆర్‌ది.

**ప్రజలారా.. మేల్కొనండి**

పాలకులు మారితే పాలన మారుతుంది అనుకున్నాం.. కానీ ఉన్న సౌకర్యాలు ఊడిపోతాయని ఎవరూ ఊహించలేదు. ఒకనాడు చీకట్లతో అలమటించిన తెలంగాణను దశాబ్దకాలంలో కాంతులమయం చేసిన నాయకత్వాన్ని, కేవలం మాటల గారడీతో పబ్బం గడుపుకుంటున్న ప్రస్తుత పాలకులను పోల్చి చూసుకోవాల్సిన సమయం వచ్చింది. హక్కులను కాలరాస్తున్నప్పుడు మౌనంగా ఉండటం అంటే అన్యాయాన్ని సహించడమే. రైతు సంక్షేమం నాశనమవుతుంటే, కష్టపడి సాధించుకున్న నాణ్యమైన విద్యుత్ వ్యవస్థ కూలిపోతుంటే చూస్తూ ఊరుకోకూడదు. నాటి కేసీఆర్ పాలనలో లభించిన భద్రతను, నేటి కాంగ్రెస్ పాలనలోని అలసత్వాన్ని బేరీజు వేసుకుని, మన హక్కుల కోసం, మన నేల తల్లి పచ్చదనం కోసం గళమెత్తాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజానీకంపై ఉంది.

## శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల డివిజన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరపాలక సంస్థలో విలీనం చెందిన గ్రామాల డివిజన్ల అభివృద్ధిపై తమ పాలకవర్గం ప్రత్యేక దృష్టి పెట్టిందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 28 వ డివిజన్ లో మేయర్ పర్యటించారు. విద్యారణ్యపురి కాలనీలో స్థానిక కార్పొరేటర్ నునావత్ భాస్కర్, కార్పొరేటర్ సాధినేణి లావణ్య మునింధర్ తో కలిసి 50 లక్షల యూఐడీఎఫ్ నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. విద్యారణ్యపురి కాలనీలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి స్థానిక డ్రైనేజీ సమస్యను తనిఖీ చేసి పరిశీలించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామన్నారు. ప్రజలు, కార్పోరేటర్లు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. 28, 3 రెండు డివిజన్ల పరిదిలోని విద్యారణ్యపురి ప్రాంతం శివారు ప్రాంతం కాబట్టి ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ పాలకవర్గం బాధ్యతన్నారు. విద్యారణ్యపురి అభివృద్ధి కోసం గత కౌన్సిల్ సమావేశంలో సాధారణ నిధుల నుండి దాదాపు 1 కోటి రూ. కేటాయించామని తెలిపారు. అంతే కాకుండా ఇటీవలే 25 లక్షల నిధులు కేటాయించి సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులను పూర్తి చేసి స్థానిక ప్రజలకు సౌకర్యం కల్పించామని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల డివిజన్ల కు తమ పాలకవర్గం అధిక సంఖ్యలో నిధులు కేటాయించి అభివృద్ధి లో ప్రాంతాలను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆడబిడ్డల సంస్కృతి, సాంప్రదాయ పండగ బతుకమ్మ కు నగరపాలక సంస్థ ఆద్వర్యంలో గతం కంటే ఘనంగా ఏర్పాట్లు చేయడం జరుతుందన్నారు. కావల్సిన ఏర్పాట్లు చేసేందుకు రూ. 2.80 కోట్లు నిధులు కేటాయించి టెండర్లు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. సద్దుల బతుకమ్మ పండగకు మూడు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా వసతులు కల్పిస్తామని తెలిపారు. అంతే కాకుండా దసర ఉత్సవాలకు కావల్సిన ఏర్పాట్లు కూడ ఘనంగా చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల సహాకారం రాష్ట్ర నిధులు తెచ్చి నగరాన్ని సుంధర నగరంగా మార్చేందుకు తమ పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డీఈ శ్రీనివాస్, ఏఈ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దసరా,నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రతా చర్యలు

### కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి...

### శాంతిభద్రతలపై నిరంతర ప్రత్యేక నిఘా

### ఎస్పీ ఆకస్మిక తనిఖీలో పోలీసులకు కీలక ఆదేశాలు



**సూర్యాపేట , అక్షిత బ్యూరో:** సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం జిల్లా ఎస్పీ కె.నరసింహా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి,సిబ్బంది విధుల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు.ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

**అప్రమత్తతే ఆయుధం..నిఘా ముమ్మరం చేయాలి**

బ్లూ కోల్ట్స్, పెట్రో కార్, డయల్-112 సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఆయా ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీటర్లు, అక్రమ రవాణాదారులు, గంజాయి కేసులతో సంబంధం ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



**పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి...**

పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని ఎస్పీ పరిశీలించారు. ప్రతి కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నేర అభియోగ పత్రాలను సకాలంలో న్యాయస్థానాలకు సమర్పించాలని,కోర్టులతో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.

**టెక్నాలజీతో నేరాల కట్టడి...**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.నేరస్తుల కదలికలపై నిఘా,నేరాల నియంత్రణ,ప్రజల భద్రత విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించు కోవడంతో పాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

**దసరా...నవరాత్రి ఉత్సవాలకు భారీ భద్రత....**

దసరా,దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకునేలా నిరంతర నిఘా, గస్తీ నిర్వహించాలని సూచించారు.దుర్గామాత మండపాల నిర్వాహకులు ముందుగానే మండపాల వివరాలను స్థానిక పోలీసులకు అందించాలని కోరారు.ఆయా ప్రాంతాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు, గస్తీ చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ తనిఖీలో సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, పలువురు ఎస్ఐలు,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతికి నిలువెత్తు రూపం: రేపటి నుంచే బతుకమ్మ సంబరాలు!

### తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతికి, ప్రకృతి ఆరాధనకు నిలువెత్తు రూపమైన బతుకమ్మ పండుగ వేడుకలు రేపటి నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ, పండుగ ప్రాముఖ్యతను మరియు ఆడబిడ్డల విశిష్టతను క్లుప్తంగా వివరించారు.

**మార్కెట్ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ వారి మాటల్లో..**

**ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీక:** బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి మరియు ఆత్మీయతకు నిదర్శనమని చైర్మన్ తెలిపారు. పుట్టింటికి వచ్చే ప్రతి ఆడబిడ్డకు ఈ పండుగ ఎంతో ప్రత్యేకమైనదని కొనియాడారు.

**ప్రకృతి ఆరాధన:** గునుగు, తంగేడు, చామంతి, బంతి వంటి వైవిధ్యమైన అడవి పూలను సేకరించి, గోపురం ఆకారంలో బతుకమ్మలను అమర్చి ప్రకృతిని పూజించే అద్భుతమైన సాంప్రదాయం ఇదని వివరించారు.



**ఘనంగా ఏర్పాట్లు:** తిరుమలగిరి మండల వ్యాప్తంగా మహిళలు, ఆడబిడ్డలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సంతోషంగా పండుగ జరుపుకునేలా స్థానిక చెరువులు మరియు నిమజ్జన ప్రాంతాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

**ఐక్యతకు మార్గం:** తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకలలో మహిళలందరూ ఒకచోట చేరి సాంప్రదాయక పాటలతో, చప్పట్లతో బతుకమ్మ ఆడటం ద్వారా పల్లెల్లో సోదరభావం మరియు ఐక్యత మరింత పెంపొందుతుందని చామంతి నరేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పే ఈ పూల పండుగను మండల పరిధిలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**ఖమ్మం /అక్షిత బ్యూరో :** పదో తరగతి ఆపైన విద్యార్హతలు కలిగి ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో షార్ట్ టర్మ్ శిక్షణతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఖమ్మం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సక్రు , జూనియర్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ నాగమణి తెలిపారు. నిన్న ఐటిఐ కళాశాల ప్రాంగణంలో సిఐడిసి వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ టెక్నీషియన్, జూనియర్ డిజైన్ క్యాడ్ /కామ్ కోర్సు ల లో శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగ అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ సిబ్బంది ఐటి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాష సాంస్కృతిని.. సాంప్రదాయాన్ని కాపాడుకుందాం

### ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ దివస్



**అదిలాబాద్, ఇచ్చోడ అక్షిత న్యూస్:** హిందీ భాష సాంస్కృతిని.. సాంప్రదాయాన్ని కాపాడు కుందామని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, టీ ప్రతాప్ సింగ్ అన్నారు. శుక్రవారం కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివాస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అధికారిక భాష అవసరమైందనీ పేర్కొన్నారు. హిందీతో పాటు దేశం లోని ఇతర భాషలకు కూడా రాజ్యాంగం గౌరవం కల్పించిందన్నారు. హిందీ సాహిత్యం కూడా భారతీ య సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక జీవనాన్ని ప్రతిబింబిస్తుందనీ చెప్పారు. దేశంలోని అన్ని భాష లను గౌరవిస్తూ హిందీ భాషను కూడా అభివృద్ధి చేయ డం ప్రతి ఒక్కరి బాధ్యతనీ స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ ను సన్మానించారు.ఈ కార్యక్ర మంలో హిందీ అధ్యాపకులు డాక్టర్.కే కాంచన, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి ప్రసాద్, రాణి, ముజీబ్, కళా శాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో బతుకమ్మ పండుగ వైభవం



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో ఏటీపీలు రవికుమార్,మహేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు నేపథ్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో బతుకమ్మ వైభవ వేడుకను నిర్వహించారు. ఉపాధ్యాయినీలు బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా ఏటీపీ రవికుమార్ మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతిక జీవనానికి, ఆచారాలకు, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ ప్రధాన ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, ఎల్లం బావి, కొయ్యలగూడెం గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలను శుక్రవారం ప్రిన్సిపాల్ ఎస్.డి సయ్యద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సవాలతో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ డి సయ్యద్, వైస్ ప్రిన్సిపల్ ఎస్డి షబ్బీర్ లు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విశిష్టమైన పూల పండుగ అని అన్నారు. మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతనీ, ముఖ్యంగా విద్యార్థులు మన పండుగల ప్రాముఖ్యతను తెలుసుకొని, మన సంస్కృతిని గౌరవించాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయినీలు దివ్య, పావని, అనుష, మౌనిక, స్రవంతి, లల్లీ, వరలక్ష్మి, శివజ్యోతి, భవాని, షాహిన్,నిలోఫర్, శ్రీలత, రాణి, స్వప్న, పూజిత,లోకేశ్వరి, సోని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిఆర్ఎఫ్ టీం వారి సహకారంతో చెట్ల తొలగింపు

**కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పీ వెంకన్న**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** కాజిపేట్ ట్రాఫిక్ పీస్ పరిధిలో శుక్రవారం రోజున మధ్యాహ్న సమయంలో కాజిపేట్ జంక్షన్ నుండి బాపూజీ నగర్ వరకు రోడ్డుకు ఎడమ వైపు ఉన్న ఎండిపోయిన, కుళ్ళిపోయిన చెట్లు ఇటీవల కురిసిన వర్షానికి ఈదురు గాలులకు పడిపోయే ప్రమాదం ఉన్నందుకు ముందస్తు చర్యలో భాగంగా జెడబ్ల్యూఎంసి సిబ్బంది డిఆర్ఎఫ్ టీంతో కలిసి ఎండిపోయిన చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బి.మంగ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకోవడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలి

**సి.ఎస్. ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి**



**గుడిపల్లి, అక్షిత ప్రతినిధి:** గుడిపల్లి మండలం కేశంనెనిపల్లి ప్రాథమిక పాఠశాలలో సి.ఎస్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి, ఎంఈఓ సముద్రాల శ్రీనయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని, టపాసుల వినియోగం వల్ల కలిగే శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ప్రకృతికి హాని కలిగిస్తే సమస్త జీవరాశి మనుగడకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. అనంతరం బతుకమ్మ సంబరాల నిర్వహణకు ఉపయోగపడే డిజిటల్ రీచార్జబుల్ సౌండ్ సిస్టమ్‌ను ఎంఈఓ సముద్రాల శ్రీనయ్య చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు దేశిడి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మార్కెట్లో ధాన్యానికి రికార్డు ధరలు

**మద్దతు ధరను మించి అదనంగా రూ.1,000 వరకు పలికిన రేటు!**

**ఐదు జిల్లాల సరిహద్దు మార్కెట్‌కు పోటెత్తిన రైతాంగం**

**ఒక్కరోజే 12,971 బస్తాల ధాన్యం రాక**

**సన్న రకానికి గరిష్ఠంగా రూ.3,710, కందులకు రూ.9,870**

**దళారులను నమ్మి మోసపోవద్దు, మార్కెట్లోనే అమ్ముకోండి: చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్**



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి :** తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నాడు రైతులు తెచ్చిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, ఐకేపీ కేంద్రాల బోనస్ కంటే భారీగా అదనపు ధర పలికినట్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ తెలిపారు. శుక్రవారం మార్కెట్ యార్డులో పంట అమ్మకాలను ఆమె స్వయంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ.. తిరుమలగిరి మార్కెట్ యాదాద్రి భువనగిరి, నల్గొండ, జనగాం, హన్మకొండ, వరంగల్, సూర్యాపేట వంటి ఐదు జిల్లాల సరిహద్దుల్లో ఉండటంతో వివిధ ప్రాంతాల నుండి రైతులు పెద్ద ఎత్తున ఇక్కడికే ధాన్యాన్ని తరలిస్తున్నారని చెప్పారు. గత సంవత్సరం సన్నాలకు బోనస్‌తో కలిపి రూ.2,883 ధర ఉండగా, ఈసారి మార్కెట్లో అంతకంటే చాలా ఎక్కువ రేటు లభిస్తోందన్నారు.

**ధరల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:**

**సన్న ధాన్యం:** మార్కెట్లో సన్న రకానికి మద్దతు ధర కంటే రూ.600 నుండి రూ.1,000 వరకు అదనంగా లభిస్తోంది. శుక్రవారం నాడు సన్నాలకు గరిష్ఠంగా రూ.3,710, కనిష్ఠంగా రూ.3,300 ధర పలికింది.

**దొడ్డు ధాన్యం:** దొడ్డు రకానికి గరిష్ఠంగా రూ.2,961 కాగా, కనిష్ఠంగా రూ.2,401 ధర వచ్చింది.

**కందులు:** కందులకు కూడా ఊహించని రీతిలో క్వింటాకు రికార్డు స్థాయిలో రూ.9,870 ధర పలికింది.

**సదుపాయాలు అద్భుతం..**

**దళారులను నమ్మొద్దు:**

మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని చైర్ పర్సన్ తెలిపారు. అందుకే రైతులు ఇక్కడికి రావడానికే మొగ్గు చూపుతున్నారని, శుక్రవారం ఒక్కరోజే 12,971 బస్తాల ధాన్యం దిగుమతి అయిందని వివరించారు. రైతులు ఎవరూ దళారుల బారిన పడి నష్టపోవద్దని, నేరుగా మార్కెట్ యార్డుకే వచ్చి తమ పంటను అమ్ముకొని లాభాలు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వై. నరేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు రాపాక సోమేష్, దొడ్డ రమేష్, మార్కెట్ కార్యదర్శి షంషీర్, మార్కెట్ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో పారదర్శకత ఏదీ?

**మార్కింగ్‌లో పక్షపాతం ఉందంటూ ఆరోపణలు..**

**24 గంటల్లో స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

**సమస్య పరిష్కారం కాకుంటే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం**

**ది నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ ఎస్.పీ.కే సాగర్**





**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కాలనీ వైపు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో మార్కింగ్, నోటీసుల జారీ ప్రక్రియపై వివాదం నెలకొంది. రోడ్డు విస్తరణ విషయంలో కొందరికి ఒక విధంగా, మరికొందరికి మరో విధంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహానికి ది నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ ఎస్.పీ.కే సాగర్ వినతిపత్రం సమర్పించారు..

మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రభావిత భవన యజమానులందరికీ ఒకే విధమైన నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.మార్కింగ్, నోటీసులపై అభ్యంతరాలు రోడ్డు విస్తరణకు సంబంధించి 200 అడుగుల మేర మార్కింగ్ చేసినట్లు, ఓ భవన యజమానికి రెండు రోజుల గడువు ఇచ్చినట్లు పేర్కొంటూ, ఇతర దుకాణాలు, భవనాల విషయంలోనూ ఇదే విధానాన్ని పాటించారా అని ప్రశ్నించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన అధికారిక గెజిట్ కాపీ, రోడ్డు హద్దులు, మార్కింగ్ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ వ్యవహారంలో మున్సిపల్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు విస్తరణ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారుల పాత్రపై ఎస్పీకే సాగర్ పలు ఆరోపణలు చేశారు.. ఎమ్మెల్యే కు ముడుపులు ముట్టాయనే ఆరోపణల్లో నిజానిజాలు తేల్చేందుకు పారదర్శక విచారణ జరపాలని, రోడ్డు విస్తరణ ప్రక్రియపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

**24 గంటల్లో స్పందించాలని డిమాండ్**

అంబేద్కర్ సెంటర్ నుంచి సుభాష్ కాలనీ వైపు రోడ్డు విస్తరణకు సంబంధించిన మార్కింగ్ ప్రక్రియను స్పష్టంగా వెల్లడించాలని, ప్రభావితులందరికీ సమాన న్యాయం చేయాలని కోరారు. 24 గంటల్లో అధికారులు స్పందించకపోతే అంబేద్కర్ సెంటర్ వద్ద నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. రోడ్డు విస్తరణ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న భవన యజమానులు, చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు..

## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**చెత్త బుట్టలు,మొక్కల పంపిణీతో పరిశుభ్రతపై అవగాహన...**

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్**



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులతో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు, సంఘాల మొదటి, రెండవ స్థాయి లీడర్లకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, చెత్తను సరైన పద్ధతిలో నిర్వహించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వారి చేతుల మీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పట్టణ పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. ప్రజలందరూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, చౌటుప్పల్ పట్టణాన్ని స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలని సూచించారు. పరిశుభ్రతను పాటిస్తూ, మొక్కలను పెంచుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులు, ప్రజల్లో పారిశుధ్యం, చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కొసనం రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉడుతల యాదయ్య, కొయ్యడ శేఖర్, ఆలే శ్రీలత చిరంజీవి, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బొల్లి గాలయ్య, దేప రమ్య రాజు, పాక చిరంజీవి, భత్తుల వాణి విప్లవ కుమార్,ఉడుగు జ్యోతి రమేష్, గడ్డం ఇందిరా రాజరత్నం, భత్తుల జయమ్మ దాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, హన్ను మహమ్మద్, పస్తం గంగారాములు, సందగళ్ల విజయ సతీష్, మహమ్మద్ బాబా షరీఫ్, షేక్ నాబీబి జానీ బాబా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్పో అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

33oo